కొలవడానికి వీలైనవి రాశులు ... కానివి అనుభూతాలు

(మే 12 తరువాయి)



సమతల దర్పణం పరావర్తన అనువర్తనాలు

- ఇది 'Z' ఆకారంలో ఉంటుంది
- దీనిలో రెండు సమతల దర్పణాలు ఉపయోగిస్తారు
- పెరిస్కోప్‌లో సమతల దర్పణాన్ని, పెరిస్కోప్ తలంలో 45 డిగ్రీల కోణంలో అమర్చుతారు
- పెరిస్కోప్‌లో దర్పణాల మధ్య కోణం '0 డిగ్రీలు'
- దీన్ని ఆర్మీ, నేవీలో ఉపయోగిస్తారు

కెలిడియోస్కోప్

- దీనిలో 3 సమతల దర్పణాలను, ఒక దానిలో మరొకటి 60 డిగ్రీల కోణంతో సమబాహు త్రిభుజాకారంలో అమర్చుతారు
- ఇది బహుళ పరావర్తన ధర్మ ఆధారంగా పనిచేస్తుంది
- దీనిలో ఉంచిన చిన్నచిన్న గాజుముక్కల వల్ల వివిధ రంగులు ఏర్పడి కంటికి ఆహ్లాదాన్ని ఇస్తాయి
- వాలు దర్పణాల వల్ల ఏర్పడే ప్రతిబింబాల సంఖ్య
- $n = 360/\theta - 1$ ($360/\theta$ సరి సంఖ్య అయినప్పుడు)
- $n = 360/\theta$ ($360/\theta$ బేసి సంఖ్య అయినప్పుడు)
- రెండు దర్పణాలను ఒకదానితో మరొకటి సమాంతరంగా లేదా ఎదురెదురుగా లేదా కోణంలో అమర్చినపుడు అనంతమైన ప్రతిబింబాలు ఏర్పడతాయి

గోళాకార దర్పణాలు రెండు రకాలు

1. పుటాకార దర్పణం
2. కుంభాకార దర్పణం

పుటాకార దర్పణం

- కుంభాకార తలానికి పూతపూయడం వల్ల పుటాకార దర్పణం ఏర్పడుతుంది
- గరిటె, స్పూన్‌ల లోపలి తలాలు పుటాకార తలాలుగా పనిచేస్తాయి
- దీనిలో కేంద్రీకృత (c), వృద్ధీకృత (m), నిజ ప్రతిబింబం (r) ఏర్పడుతుంది
- వీటిని కేంద్రీకృత దర్పణాలు అంటారు (convergent mirrors)

ఉపయోగాలు

- ENT, దంతాలు, కంటి వైద్యులు ఉపయోగిస్తారు
- కాబట్టి దీన్ని డాక్టర్స్ మిర్రర్ అంటారు
- సౌరశక్తి ఘటాల్లో ఉపయోగిస్తారు, కాబట్టి వీటిని బర్నింగ్ మిర్రర్ అంటారు
- షేవింగ్ మిర్రర్, మేకప్ మిర్రర్ అని కూడా అంటారు
- దీన్ని వాహనాల హెడ్‌లైట్స్‌లో ఉపయోగిస్తారు
- టార్చ్‌లైట్, కెమెరా ఫ్లాష్ లైట్‌లో ఉపయోగిస్తారు

కుంభాకార దర్పణం

- పుటాకార తలానికి పూత పూయడం వల్ల కుంభాకార దర్పణం ఏర్పడుతుంది
- స్పూన్, గరిటెల బయటి తలాలు కుంభాకార తలాలుగా పనిచేస్తాయి
- దీనిలో వికేంద్రీకృత (d), క్షయకృత (d), మిథ్యా ప్రతిబింబం (v) ఏర్పడుతుంది
- వీటిని వికేంద్రీకృత దర్పణాలు అంటారు (డైవర్జంట్ మిర్రర్స్)

ఉపయోగాలు

- వీటిని వాహనాల సైడ్ మిర్రర్‌గా డ్రైవర్స్ ఉపయోగిస్తారు
- కాబట్టి వీటిని డ్రైవర్స్ మిర్రర్ అంటారు
- దీన్ని రియర్ వ్యూ మిర్రర్ అంటారు
- సెక్యూరిటీ కోసం ఏటీఎంలో ప్రమాదాలు నివారించడానికి ఘాట్ రోడ్స్‌లో ఉపయోగిస్తారు
- ఆగ్రా కోట నుంచి తాజ్‌మహల్‌ను వీక్షించడానికి ఆగ్రా కోటలో కుంభాకార దర్పణాన్ని అమర్చారు
- వీధి లైట్లలో కుంభాకార తలాలను ఉపయోగిస్తారు

కొలతలు

- కొలవడానికి వీలుగా ఉన్న వాటిని రాశులు అంటారు
- కొలవడానికి వీలుగా లేని వాటిని అనుభూతాలు అంటారు
- గతంలో పొడవు, ద్రవ్యరాశి, కాలం అని మూడు భౌతిక రాశులు ఉండేవి
- వీటిని కొలవడానికి మూడు పద్ధతులు ఉన్నాయి
  1. FPS – Foot Pound Second
  2. CGS – Centimeter Gram Second
  3. MKS – Meter Kilogram Second
- ఎఫ్‌పీఎస్ పద్ధతిని బ్రిటిష్ పద్ధతి అంటారు
- దీన్ని పురాతన పద్ధతి అని, వాడుకలో లేని పద్ధతి అని అంటారు
- సీజీఎస్, ఎంకేఎస్‌ను మెట్రిక్ పద్ధతి అని అంటారు
- ఇది దేశంలో 1957, ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చింది
- ఎంకేఎస్‌ను ఎస్ఐ పద్ధతి అని కూడా పిలుస్తారు
- ఎస్ఐ పద్ధతి 1970 నుంచి అమల్లోకి వచ్చింది

SI పద్ధతి

- రాశి – పొడవు
- ప్రమాణం – మీటర్
- రాశి – ద్రవ్యరాశి
- ప్రమాణం – కిలోగ్రామ్
- రాశి – కాలం
- ప్రమాణం – సెకను
- రాశి – కరెంట్
- ప్రమాణం – సెకను
- రాశి – ఉష్ణోగ్రత
- ప్రమాణం – కెల్విన్
- రాశి – కాంతి తీవ్రత
- ప్రమాణం – కాండెలా
- రాశి – పదార్థ పరిమాణం
- ప్రమాణం – మోల్

అదనపు రాశులు

- సమతల కోణం – రేడియన్
- ఘన కోణం – స్టేరేడియన్
- కొలతలు రెండు రకాలు

1. సాధారణ ప్రమాణాలు

- ఉదా. మూర, జాన, బెత్త

2. ప్రామాణిక కొలతలు/ ప్రమాణాలు

- ఉదా. మీటర్, కిలోగ్రామ్, సెకను, ఆంపియర్
- మొగలుల కాలంలో భూములను గజ, బిగలో కొలిచేవారు
- గజం అంటే 3 అడుగులు
- అడుగు అంటే 12 అంగుళాలు
- గజంను ఆంగ్లంలో యార్డ్ అంటారు
- పొడవు అంతర్జాతీయ ప్రమాణం – మీటర్
- ఫ్రాన్స్‌లోని సేవర్స్ మ్యూజియంలో భద్రపరచిన ప్లాటినం, ఇరిడియం లోహాల మిశ్రమంతో చేసిన కడ్డీ పొడవును మీటర్‌గానూ కడ్డీ ద్రవ్యరాశిని కిలోగ్రాముగా తీసుకొంటారు

మీటర్ గుణిజాలు, ఉపగుణిజాలు

- డెకా, హెక్టా, కిలో అనేవి మీటర్ గుణిజాలు
- మిల్లీ, సెంటీ, డెసీ అనేవి మీటర్ ఉపగుణిజాలు

గుణిజాలు

10^0 – మీటర్	10^1 – డెకా
10^2 – హెక్టా	10^3 – కిలో
10^6 – మెగా	10^9 – గిగా
10^{12} – టెరా	10^{15} – బెటా
10^{18} – ఎకా	10^{21} – జెప్టా
10^{24} – ఎటా	

ఉపగుణిజాలు

10^0 – మీటర్	10^{-1} – డెసీ
10^{-2} – సెంటీ	10^{-3} – మిల్లీ
10^{-6} – మైక్రో	10^{-9} – నానో
10^{-12} – పికో	10^{-15} – ఫెర్మో
10^{-18} – అట్టో	10^{-21} – జెప్టో
10^{-24} – ఎట్టో	

- సరళరేఖ పొడవును కొలవడానికి స్కేల్, టేపు మొదలైనవి ఉపయోగిస్తారు
- వక్రరేఖ పొడవును కొలవడానికి దారం, స్కేల్‌ను ఉపయోగిస్తారు

వైశాల్యం

- ఒక వస్తువు ఆక్రమించిన ప్రదేశాన్ని – వైశాల్యం అంటారు
- దీనికి ప్రమాణం = చదరపు యార్డ్ (cm^2, m^2)
- $1m^2 = 10^4\ cm^2$
- $1cm^2 = 10^{-4}\ m^2$
- క్రమాకార వస్తువుల వైశాల్యాన్ని కొలవడానికి సూత్రాలను ఉపయోగిస్తారు
- క్రమరహిత వస్తువుల వైశాల్యాన్ని కొలవడానికి గ్రాఫ్ పేపర్‌ను ఉపయోగిస్తారు

ప్రశ్న: గ్రాఫ్ పేపర్‌ను ఉపయోగించి ఆకు వైశాల్యాన్ని కనుగొనడంలో ఆకు గ్రాఫ్ పేపర్‌లో 15 పూర్తి బాక్సులు, 10 సగం కంటే తక్కువ బాక్సులు, 6 సగం బాక్సులు, 8 సగం కంటే ఎక్కువ బాక్సులు ఆక్రమించినది అయినా ఆకు వైశాల్యం ఎంత?

జ : పూర్తి బాక్సుల సంఖ్య = 15

- సగం కంటే తక్కువ బాక్సుల సంఖ్య = x
- సగం బాక్సుల సంఖ్య = 6
- సగం కంటే ఎక్కువ బాక్సుల సంఖ్య =8
- మొత్తం వైశాల్యం = 15+6 (సగం)+8 = 15+3+8
- ఆకు వైశాల్యం = 26 cm^2

ప్రశ్న. 10 నాణెముల మందం 3 సెం.మీ అయితే ఒక్కొక్క నాణెం మందం ఎంత?

జ: 10 – 3 సెం.మీ
1 – ?
ఒక నాణెం మందం = n నాణేల మందం/n
X x 10= 3x1
X = 3/10 = 0.3 cm (or) 3 mm

గ్రూప్-డి, ఆర్ఆర్‌బీ ప్రత్యేకం

కెమిస్ట్రీ

ఘన పరిమాణం

- ప్రమాణాలు = m^3/cm^3 (cc)
- $1m^3 = 10^6$ cc
- $1m^3$ = m x m x m = 100 cm x 100 cm x 100 cm = $10^6 cm^3$
- 1cc = 1 ml
- $1\ m^3 = 10^6 ml$
- $1\ lt = 10^3$ ml
- $1m^3 = 10^3 l$
- క్రమాకార వస్తువుల ఘనపరిమాణాన్ని కనుగొనడానికి వాటికి సంబంధించి సూత్రాలను ఉపయోగిస్తారు
- అక్రమాకార వస్తువుల ఘనపరిమాణాన్ని కనుగొనడానికి కొలజాడీని ఉపయోగిస్తారు

ప్రశ్న : కొలజాడీని ఉపయోగించి రాయి ఘనపరిమాణం కనుగొనడంలో రాయి వేయక ముందు కొలజాడీలో నీటి మట్టం 20 మి.లీ రాయి వేసిన తర్వాత నీటి మట్టం 50 మి.లీగా నమోదయ్యింది. అయితే రాయి ఘనపరిమాణం ఎంత?

జ. రాయి ఘనపరిమాణం = 50 ml – 20 ml= 30ml/30cc

- నీటిలో కరిగే పదార్థాల ఘనపరిమాణాన్ని కొలవడానికి నీటికి బదులుగా కిరోసిన్ ఉపయోగిస్తారు

అయస్కాంతం

- మార్నిషియా ప్రాంతానికి చెందిన మాగ్నస్ అనే గొర్రెల కాపరి అయస్కాంతాన్ని గుర్తించాడు
- అయస్కాంతం – మాగ్నటైట్ అనే ధాతువు నుంచి వస్తుంది
- అయస్కాంతాలకు ఉండే ఆకర్షణ గుణాన్ని మాగ్నటిజం అంటారు
- వేద కాలంలో అయస్కాంతాలను చుంబకం అనేవారు
- సహజ సిద్ధంగా దొరికే అయస్కాంతాలను లోడ్ స్టోన్స్ అంటారు
- ఇప్పటి వరకు కనుగొన్న బలమైన, శక్తిమంతమైన అయస్కాంతం నియోడైనిమయం
- శాశ్వత అయస్కాంతాలను తయారు చేయడానికి స్టీల్(ఉక్కు)ను ఉపయోగిస్తారు
- దండయస్కాంతాలను తయారు చేయడానికి 'Alnico'ని ఉపయోగిస్తారు
- Al–అల్యూమినియం
- Ni–నికిల్
- Co–కోబాల్ట్
- విద్యుత్ అయస్కాంతాలను తయారు చేయడానికి మొత్తని ఇనుమును ఉపయోగిస్తారు

అయస్కాంత ధర్మాలు

1. జంట ధర్మం 2. ధ్రువాల ధర్మం
3. దిశా ధర్మం 4. ప్రేరణ ధర్మం

సురేష్,
ఏకేఆర్ స్టడీ సర్కిల్,
వికారాబాద్

విద్య, ఉద్యోగ సమాచారం

హెచ్‌పీసీఎల్‌లో..

హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 103
- **పోస్టులు:** జూనియర్ ఎగ్జిక్యూటివ్
- **విభాగాలు:** మెకానికల్, ఎలక్ట్రికల్, ఇన్‌స్ట్రుమెంటేషన్, కెమికల్, ఫైర్ అండ్ సేఫ్టీ
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మే 21
- **వెబ్‌సైట్:** https://hindustanpetroleum.com

ప్రాజెక్ట్ సైంటిస్టులు...

నేషనల్ సెంటర్ ఫర్ మీడియం రేంజ్ వెదర్ ఫోర్‌కాస్టింగ్‌లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 34
- **పోస్టులు:** ప్రాజెక్ట్ సైంటిస్ట్, టెక్నికల్ ఆఫీసర్, సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మే 23
- **వెబ్‌సైట్:** https://www.ncmrwf.gov.in

ఇస్రోలో సైంటిస్టులు...

ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 63
- **పోస్టులు:** సైంటిస్ట్/ఇంజినీర్
- **విభాగాలు:** ఎలక్ట్రానిక్స్, మెకానికల్, కంప్యూటర్ సైన్స్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మే 19
- **వెబ్‌సైట్:** www.isro.gov.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

- గ్రూప్స్,ఆర్.ఆర్.బి : చరిత్ర, కరెంట్ అఫైర్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

కనిష్కుని ఆస్థానంలోని సుప్రసిద్ధ వైద్యుడు ఎవరు?

(ఏప్రిల్ 28 తరువాయి)

283. అశోక చక్రవర్తి ధమ్మ సిద్ధాంతంలోని అతిముఖ్య అంశం?
1. సొంత నిగ్రహం 2. కరుణ
3. దాన గుణం 4. శాంత గుణం

284. అశోకుడు సింహాసనమధిష్టించిన తరువాత ఎన్నోయేట కళింగ యుద్ధం జరిగింది?
1. మొదటి సంవత్సరం
2. 8వ సంవత్సరం
3. 5వ సంవత్సరం
4. 13వ సంవత్సరం

285. అశోకుని స్తంభాల నిర్మాణంలో వాడిన ఎర్రరంగు ఇసుకరాయిని ఎక్కడి నుంచి తీసుకొచ్చారు?
1. తక్షశిల 2. చునార్
3. సోపార 4. నీలగిరి కొండలు

286. సారనాథ్ అశోక స్తంభంపై చెక్కబడని జంతువుల్లో ఒకటి?
1. వృషభం 2. ఏనుగు
3. జింక 4. అశ్వం

287. మౌర్యుల కాలంలో భూమార్గం ద్వారా జరిగే వర్తక వ్యాపారానికి ప్రధాన కేంద్రం?
1. తక్షశిల 2. శ్రావస్తి
3. పశ్చిమతీర ప్రాంతం
4. తూర్పు కోస్తాతీరం

288. అశోక చక్రవర్తి శ్రీనగర్ పట్టణ నిర్మాత అని తెలిపే ఆధార గ్రంథం?
1. మహావంశం 2. రాజతరంగిణి
3. ఇండికా 4. పాహియాన్ అకౌంట్

289. కౌటిల్యుడు అర్థ శాస్త్రం ప్రకారం మౌర్యుల కాలంలో ఎన్ని రకాల బానిసలుండేవారు?
1. 3 రకాలు 2. 6 రకాలు
3. 5 రకాలు 4. 7 రకాలు

290. మౌర్యుల కాలంలో బ్రాహ్మణులు పొందిన ప్రత్యేక హక్కు?
1. అంగవిచ్ఛేద శిక్ష లేదు
2. భూములు కలిగి ఉండవచ్చు
3. పన్నులు చెల్లించవలసిన అవసరం లేదు
4. విదేశీ పర్యటనకు వారికి ప్రభుత్వ అనుమతి అవసరం లేదు

291. చంద్రగుప్తుడు తన జీవిత చివరి దశ ఎక్కడ గడిపాడు?
1. మస్కీ 2. శ్రావణ బెళగొళ
3. సోపార 4. మధుర

292. సారనాథ్ సింహ కిరీట సౌందర్యాన్ని ప్రశంసిస్తూ 'ప్రాచీన యుగానికి చెందిన జంతుశిల్పాల్లో దీనికంటే సుందరమైంది మరొకటి లేదు' అని ఎవరు అభిప్రాయపడ్డారు?
1. వి.ఏ.స్మిత్ 2. నీలకంఠశాస్త్రి
3. భండార్కర్ 4. లాంగ్‌హార్స్ట్

293. 'వాసుదేవ మతానికి ' ప్రధాన కేంద్రం?
1. మధుర 2. పాటలీపుత్రం
3. సోపార 4. కళింగ

294. చిట్టచివరి మౌర్య చక్రవర్తి ఎవరు?
1. సునీముడు 2. బృహద్రథుడు
3. కులీనుడు 4. జనకుడు

295. పుష్యమిత్రుడు ఏ మతాన్ని ఆదరించాడు?
1. బ్రాహ్మణ మతం 2. జైన మతం
3. వాసుదేవ మతం 4. బౌద్ధ మతం

296. 'శుంగలు పరమత సహనాన్ని ప్రదర్శించే స్తూపం' వీటిల్లో ఒకటి?
1. అమరావతి స్తూపం
2. సాంచీ స్తూపం
3. బార్హుత్ స్తూపం 4. పైవేవీకావు

297. సుప్రసిద్ధ వైయాకరుణుడైన పంతంజలి ఏ రాజుకు సమకాలీకుడు?
1. అగ్ని మిత్రుడు 2. పుష్య మిత్రుడు
3. అశోకుడు 4. దేవభూతి

298. కాణ్వాయున వంశాన్ని అంతం చేసినవారు?
1. మౌర్యులు 2. శుంగులు
3. శాతవాహనులు 4. వాకాటకులు

299. యువరాజుల్లో సుప్రసిద్ధుడు?
1. మీనాండర్ 2. యాథిడెమస్
3. డిమట్రియస్ 4. అంటియోకస్

300. 'మిళిందపన్హ' అనే రచన మీనాండర్ ఏ బౌద్ధపండితునితో జరిపిన చర్చల ఫలితంగా రూపొందింది?
1. అశ్వఘోషుడు 2. నాగార్జునుడు
3. వసుమిత్రుడు 4. నాగసేనుడు

301. శాతవాహనుల ఏ ఉత్తరాపథ రాజుల అనంతరం భారతదేశ చరిత్రలో కీర్తి గడించారు?
1. నందరాజులు 2. మౌర్యులు
3. వాకాటకులు 4. గుప్తులు

302. శాతవాహనుల రాజధాని?
1. ధాన్యకటకం 2. అహోబిలం
3. శ్రీశైలం 4. విజయవాడ

303. శాతవాహనుల మూలపురుషుడు అయిన సిముకిని నాణేలు ఈ మధ్యాకాలంలో ఎక్కువగా ఎక్కడ లభ్యమైయ్యాయి?
1. ధూళికట్టు 2. కోటిలింగాల
3.అమరావతి 4. నాగార్జునకొండ

304. కింది రెండు జాబితాలను జరతపరచి ఇచ్చిన సంకేతాలను ఉపగియోంచి సమాధానం ఎంపిక చేయండి?

జాబితా–1	జాబితా–II
1) నానాఘాట్ శాసనం	ఎ) శకరాజు, రుద్రదమనుడు
2) నాసిక్ శాసనం	బి.) శాతవాహనరాణి, నాగానిక
3) జునాగడ్ శాసనం	సి) చేధిరాజు, ఖారవేలుడు
4) హాథిగుంప శాసనం	డి) శాతవాహన రాజమాత, బాలశ్రీ
	ఇ) ఇండోగ్రీక్ రాజు, మీనాండర్

సంకేతాలు

1–బి	2–సి	3–ఇ	4–డి
1–ఇ	2–బి	3–డి	4–ఎ
1–బి	2–డి	3–ఎ	4–సి
1–డి	2–బి	3–ఎ	4–సి

గ్రూప్-డీ, ఆర్ఆర్‌బీ ప్రత్యేకం

హిస్టరీ

305. 'పెరిప్లస్–ఆఫ్–ది ఎరిత్రియన్‌సీ' అనే క్రీ.శ 1వ శతాబ్దం రచన శాతవాహనుల కాలం నాటి ఏ విషయాలను వివరిస్తుంది?
1. సామాజిక పరిస్థితులు
2. మతపరిస్థితులు
3. ఆర్థిక పరిస్థితులు
4. సముద్రాంతర వ్యాపారం

306. 'లీలావతి పరిణయం' అనే ప్రాకృత రచనలో ఏ శాతవాహన రాజు వివాహం వర్ణించబడింది?
1. మొదటి శాతకర్ణి 2. పులోమావి
3. గౌతమీపుత్ర శాతకర్ణి
4. హాలుడు

307. ఇటీవల కాలంలో 'సాద్వహన' అనే పేరున్న ప్రాచీన నాణేలు ఎక్కడ లభించాయి?
1. మస్కీ 2. గుంటూరు
3. విజయవాడ 4. హనుమకొండ

308. 'టాలామీ' వివరణ ప్రకారం శాతవాహనుల తొలి రాజధాని?
1. గుంటూరు 2. పైఠాన్
3. వజీరాబాద్ 4. శ్రీకాకుళం

309. కుంతల శాతకర్ణి ఆస్థానంలోని గొప్ప కవుల్లో ఒకడైన శర్వవర్మన్ రచన పేరు?
1. కాతంత్ర వ్యాకరణం
2. బృహత్కథ 3. గాథాసప్తశతి
4. కామసూత్రాలు

310. ఏ శాతవాహన చక్రవర్తి 'త్రిసుముద్రలోయ పీతవాహన' అనే బిరుదు ధరించాడు?
1. మొదటి శాతకర్ణి
2. పులోమావి 3. యజ్ఞశ్రీ
4. గౌతమీపుత్రశాతకర్ణి

311. శాతవాహనుల నాణేలపై ఏ చిహ్నం అత్యధికంగా కనబడుతుంది?
1. లక్ష్మీదేవి 2. గరుడ
3. నౌక 4. బాణం

312. నాగానిక ఏ శాతవాహన రాజు భార్య?
1. యజ్ఞశ్రీ 2. గౌతమీపుత్ర శాతకర్ణి
3. పులోమావి 4. మొదటి శాతకర్ణి

313. కనిష్కుడు ఆదరించిన బౌద్ధ మత శాఖ?
1. హీనయానం 2. మహాయానం
3. థేరవాదం 4. పైవన్నీ

314. కశ్మీర్ కనిష్కుని సామ్రాజ్యంలో అంతర్భాగమని రాసిన విదేశీ ముస్లిం రచయిత?
1. అల్‌బెరూని 2. ఆల్‌మసూది
3.ఫెరిష్టా 4. సులేమాన్

315. కనిష్కుని శాసనాలు, నాణేలు ఏ ప్రాంతంలో లభించలేవు?
1. ఉత్తర ప్రదేశ్ 2. పంజాబ్
3. సింధు 4. బెంగాల్

316. కనిష్కుడు చైనాపై దండెత్తినప్పుడు, కనిష్కుడని సైన్యాలను ఓడించిన చైనా సేనాని?
1. పంచావో 2. సుకిహితో
3. సుమితో 4. చుంగోహై

317. కనిష్కుడు బౌద్ధమత అభిమానిగా మారడానికి ఏ బౌద్ధ ఆచార్యుడు కారణం?
1. వీర ఆచార్య
2. పార్శ్వ ఆచార్యుడు
3. అశ్వఘోషుడు 4. వసుమిత్రుడు

318. కుషాణుల్లో చిట్టచివరి రాజు?
1. రెండో వాసుదేవుడు
2. మూడో కనిష్కుడు
3. వశిష్కుడు 4. హనిష్కుడు

319. కనిష్కుని శాసనాలు ఏ లిపిలో లేవు?
1. గ్రీకు లిపి 2. సంస్కృతం
3. బ్రాహ్మీ లిపి 4. ప్రాకృతం

320. గ్రీకు విద్వాంసుడైన ఇంజినీర్ ఎజిసిలస్‌ను ఆదరించిన రాజు?
1. అశోకుడు 2. కనిష్కుడు
3. హర్షుడు 4. పైవేవీ కావు

321. వీటిల్లో ఒకటి అశ్వఘోషుడి రచన కాదు?
1. బుద్ధ చరితం
2. సౌందర నందనం
3. శారిపుత్ర ప్రకరణం
4. అభిదమ్మ పీఠకం

322. కనిష్కుని ఆస్థానంలోని సుప్రసిద్ధ వైద్యుడు?
1. చరకుడు 2. శుశ్రుతుడు
3. నాగార్జునుడు 4. వాగ్భటుడు

323. కనిష్కుడు శ్రీనగర్ ప్రాంతంలో కనిష్కపురం అనే నగరాన్ని నిర్మించాడని తెలిపే రచన?
1. హర్ష చరిత్ర 2. రాజతరంగిణి
3. సి–యూ–కి 4. నాగానందం

324. కనిష్కుడి కాలంలో భారతీయ–గ్రీకు శిల్పుల కలయిక వల్ల ఏ శిల్పకళ రూపొందింది?
1. గాంధార శిల్పకళ
2. మధుర శైలి శిల్పకళ
3. మధుబన్ శైలి శిల్పకళ
4. కశ్మీరీ శైలి శిల్పకళ

325. కనిష్కుడు అనంతరం సింహాసాన్ని అధిష్టించిన కుషాన్ రాజు?
1. వసిష్కుడు 2. హవిష్కుడు
3. వసుదేవుడు 4. రెండో కనిష్కుడు

326. కుషాణుల్లో మొదటి రాజు?
1. కుజుల కాడ్‌ఫియస్
2. వీమా కాడ్‌ఫియస్
3. కనిష్కుడు 4. హవిష్కుడు



327. గుప్తరాజుల్లో ఎవరు మొదటిసారి 'మహారాజాధిరాజ' అనే బిరుదు ధరించాడు?
1. శ్రీగుప్తుడు
2. ఘటోత్కచుడు
3. మొదటి చంద్రగుప్తుడు
4. రెండో చంద్రగుప్తుడు

328. మొదటి చంద్రగుప్తుడి సామ్రాజ్య విస్తరణకు దోహదపడిన వివాహం ఏ రాజ వంశ రాజకుమార్తెతో జరిగింది?
1. వాకాటక 2. పుష్యభూతి
3. లిచ్ఛవీ 4. ముద్ర

329. మొదటి చంద్రగుప్తుడు సింహాసనమధిష్టించిన తరువాత ముద్రించిన బంగారు నాణేలు ఏ అంశాన్ని సూచిస్తుంది?
1. లిచ్ఛవీ రాజకుమార్తెయైన కుమార దేవితో వివాహం
2. ఉత్తర భారతంలో అతడు అందరు ప్రముఖ రాజులను ఓడించిన సందర్భం
3. లిచ్ఛవీ వంశంలో కుదిరిన ఒడంబడిక
4. దక్షిణాపథంలో అతడు సాధించిన విజయం

330. గుప్త శకాన్ని చంద్రగుప్తుడు ఏ సంవత్సరంలో ప్రారంభిచాడు?
1. క్రీ.శ 319 2. క్రీ.శ. 320
3. క్రీ.శ. 315 4. క్రీ.శ 325

331. సముద్రగుప్తుని సుప్రసిద్ధ ప్రశస్తియైన అలహాబాద్ స్తంభ శాసనాన్ని రచించిన హరిసేనుడు కింది ఏ పదవిని నిర్వహించాడు?
1. సంధి విగ్రహ 2. భండారక
3. సేనాధిపతి 4. ఉపరిక

332. సముద్రగుప్తుని సైనిక విజయాలతో విశేషంగా ఆకర్షితుడైన ఏ చరిత్రకారుల్లో ఒకరు అతన్ని 'ఇండియన్– నెపోలియన్'' గా వర్ణించాడు?
1. అర్.సి. మజుందార్
2. సర్. విలియం జోన్స్
3. వీఏ స్మిత్ 4. శ్రీవాత్సవ

333. సముద్రగుప్తుడు ఓడించిన కోసల రాజు?
1. వ్యాఘ్రరాజు 2. మహేంద్రుడు
3. స్వామిదత్తుడు 4. ధనంజయుడు

334. సముద్రగుప్తుని పరిపాలనా కాలం?
1. క్రీ.శ 330–360
2. క్రీ.శ 320–350
3. క్రీ.శ 315–340
4. క్రీ.శ 335–375

జవాబులు

281.1	282.2	283.4	284.4
285.2	286.3	286.3	287.1
288.2	289.3	290.3	291.2
292.1	293.1	294.2	295.1
296.3	297.2	298.3	299.1
300.4	301.2	302.1	303.2
304.3	305.4	306.4	307.1
308.2	309.1	310.4	311.3
312.4	313.2	314.1	315.4
316.1	317.2	318.1	319.1
320.2	321.4	322.1	323.2
324.1	325.1	326.1	327.3
328.3	329.1	330.2	331.3
332.3	333.2	334.4	

తెలుగు అకాడమీ సౌజన్యంతో..